www.nagaranijam.com
PRGI/RNI NO: APTEL/2013/54450




# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NN TV TELANGANA నగర నిజం

సంపుటి : 13 | సంచిక :338 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 25 బుధవారం, ఫిబ్రవరి 2026 | పేజీలు : 4+ | ₹ 3

Volume : 13 | Issue : 338 | Rangareddy | Editor : Yela.Purushotham | 25 Wednesday , February 2026 | Pages : 4 + | Price : 3/-

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఈదమ్మ గుడి నిర్మాణానికి రూ.50 వేల విరాళం



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 24 ( నగరనిజం ) :** ఆలయాల నిర్మాణంలో తమ వంతు అండగా నిలుస్తానని బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ఉప్పరిగూడ మాజీ సర్పంచ్ బూడిద రాంరెడ్డి అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో వడ్డెర కులస్తులు నిర్మిస్తున్న ఈదమ్మ గుడి నిర్మాణానికి బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి రూ.50 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈదమ్మ దయతో ప్రజలంతా సుఖ,శాంతులతో మెలగానికి ఆకాంక్షించారు. ఈదమ్మ గుడి నిర్మాణంలో తాము భాగస్వాములు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ఆలయాల నిర్మాణానికి తమ వంతుగా అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం వడ్డెర కులస్తులు బూడిద రాంరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం, ఫౌండేషన్ సభ్యులు రమేష్, కుమార్, చిన్న, జగన్, రవి, రాజు, రఘుపతి, సురేందర్, అబ్బయ్య, రాజు, వడ్డెర కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ
- ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి
- పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి
- ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్



**ఖమ్మం:(నగర నిజం బ్యూరో) ఫిబ్రవరి– 24:** ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించాలని సి.ఎస్. కే రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సీఎస్, అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె. రామకృష్ణ రావు మాట్లాడుతూ, పరీక్షలు ఎటువంటి రిమార్కులు లేకుండా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశ ద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడుతూ, పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా బందోబస్తు తో పటిష్టంగా చేపట్టాలన్నారు. సిబ్బందికి కావాల్సిన అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల రవాణాకు ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహాయించి, ఏ ఒక్కరికి మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రాల లోకి అనుమతించవద్దని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలాక్ట్రానిక్ పరికరాలు, వాచ్ లకు అనుమతి లేదన్నారు. పరీక్షకు గంట ముందు వాష్ రూం లు సానిటేషన్ చేపట్టి, క్షున్నంగా తనిఖీలు చేసి, ఎటువంటి అనుమానిత వస్తువులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరా ఉండాలని, అంతరాయంలేని విద్యుత్ అందించాలని, పారిశుద్ధ్య చర్యలు2 చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు సరిపడ బెంచీలు, ఫర్నీచర్ ఉండాలని, కనీస సౌకర్యాల కల్పన చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా రవాణాశాఖ అధికారి జగదీష్, టిజి ఆర్టీసీ ఆర్ఎం వెంకన్న, మునిసిపల్ కమిషనర్లు మునవర్ అలీ, గురులింగం, సంపత్ కుమార్, రామ్ దుర్గారెడ్డి, నర్సింహ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో ఘనంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

- అమ్మవారికి బోనమెత్తిన కొండ గణేష్ గౌడ్ కుటుంబం
- గొల్లపల్లి ఈతవనం వద్ద గౌడ సంఘం నేత కొండ గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 24(నగరనిజం ప్రతినిధి):** గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని గొల్లపల్లిలో రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. మూడు రోజుల వేడుకల్లో భాగంగా రేణుక ఎల్లమ్మ తల్లికి శంషాబాద్ గౌడ సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శి కొండా గణేష్ గౌడ్ – ప్రభావతి దంపతుల ఆధ్వర్యంలో బోనాలు సమర్పించారు.గొల్లపల్లి లోని ఈత వనం వద్ద జరిగిన మూడు రోజుల వేడుకలతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివెరిసింది. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన గీత కార్మిక సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శి కొండా గణేష్ గౌడ్ – ప్రభావతి దంపతులు రెండేళ్ల క్రితం ఈత వనం వద్ద రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించారు. దీంతో రేణుక ఎల్లమ్మ తల్లికి వరుసగా మూడేళ్లు కళ్యాణ వేడుకలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో గత ఏడాది తొలిసారిగా అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు కొండా గణేష్ గౌడ్ – ప్రభావతి దంపతులు. కాగా రెండవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మూడు రోజుల ఎల్లమ్మ పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు ఆరుట్ల శంకర్ స్వామి సారథ్యంలో మూడు రోజుల ఎల్లమ్మ పండుగ మహోత్సవాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. తొలి రోజున అమ్మవారికి మేకను సమర్పించిన కొండ గణేష్ గౌడ్ – ప్రభావతి దంపతుల కుటుంబం... రెండవ రోజున సామూహిక బోనాలు సమర్పించారు. సోమవారం రాత్రి నిర్వహించిన బోనాల వేడుకతో గొల్లపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివెరిసింది.

### అమ్మవారికి బోనం సమర్పించిన కొండ గణేష్ గౌడ్ దంపతులు

వేడుకల్లో భాగంగా కొండ గణేష్ గౌడ్ ప్రభావతి దంపతులు కుటుంబ సమేతంగా గ్రామ దేవతతో పాటు ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు.కాగా ముగింపు వేడుకల్లో భాగంగా మంగళవారం నాడు ఆరుట్ల శంకర్ స్వామి ఆధ్వర్యంలో గొల్లపల్లిలోని ఈతవనం ఎదురుగా నిర్మించిన ఎల్లమ్మ తల్లి ఆలయం లో అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గొల్లపల్లి గ్రామం తో పాటు పరిసర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన శంషాబాద్ గీత కార్మిక సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శి కొండా గణేష్ గౌడ్.... వరుసగా రెండవ ఏడాది ఎల్లమ్మ తల్లి పండుగను ఘనంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో తమ కుటుంబ సభ్యులతోపాటు ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన ప్రకటించారు. కళ్యాణ మహోత్సవం వేడుకలో అల్వాల్ 159వ వార్డు మాజీ కార్పొరేటర్ బూనేటి అనిల్ కిషోర్ గౌడ్, గొల్లపల్లి మాజీ సర్పంచ్ జిట్టే సిద్ధులు, శంషాబాద్ గీత కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు పంతంగి విఠలయ్యయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి పవన్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ నేత బునేటి వెంకటేష్ గౌడ్, తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కె.సునీల్ గౌడ్, చిన్న గోల్కొండ సహకార బ్యాంకు చైర్మన్ ధవనాకర్ గౌడ్, గౌడ సంఘం నేతలు కొండ భాస్కర్ గౌడ్, కొండ భాస్కర్ గౌడ్, కొండ సిద్ధు గౌడ్, బునేటి కృష్ణ గౌడ్, బూనేటి చిన్న శివకుమార్ గౌడ్, కామారెడ్డి రామేశ్వరం పల్లి ఉపసర్పంచ్ వినోద్ గౌడ్, శంషాబాద్ అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు కమ్మదానం ఆంజనేయులు గౌడ్, బీజేపీ సీనియర్ నేత కాసుల సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## టీయూఎఫ్ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఓరుగంటి ఆనంద్



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 24 ( నగరనిజం ) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా ఓరుగంటి ఆనంద్ ఎన్నికయ్యారు. మంగళవారం కరీంనగర్ పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఓరుగంటి ఆనంద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా జెనిగే విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులుగా కొంతం యాదిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నరేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా జోర్క రాము ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా నక్క జంగయ్య గౌడ్, అబ్దుల్లాపూర్మెట్ మండల అధ్యక్షులుగా బంగారి నర్సింగ్ రావు, తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి అహర్నిశలు పాటుపడతాన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు జానకి రెడ్డి, రాష్ట్ర మీడియా అధ్యక్షులు దుగ్గాని శ్యామల, ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు స్కూల్ డ్రెస్ పంపిణి చేసిన జిల్లా విద్యాధికారి రాము




**రాయికల్ ఫిబ్రవరి 24 (నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేసిన విద్యాధికారి రాము ఈ సందర్భంగా విద్యాధికారి రాము మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్య సమర్థవంతంగా నిర్వహించబడుతుందని చిన్నారులందరికీ ప్రభుత్వం తరపున ఏకరూప దుస్తులు, బూట్లు అందజేశారు ప్రజలందరూ ప్రభుత్వ స్కూళ్లలో పిల్లలను చేర్పించి పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు కార్యక్రమంలో ఏమో చంద్రశేఖర్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు సతీష్,ఉపాధ్యాయులు సాయికృష్ణ,సునీత రమేష్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడికి అండగా ముద్దసాని కిరణ్ రెడ్డి

- రూ. 5,000 ఆర్థిక సహాయం



**వలిగొండ, ఫిబ్రవర24( నగరనిజం)** వలిగొండ మండలం మొగిలిపాక గ్రామానికి చెందిన షేక్ ఖాసీం ఇటీవల చిట్యాల నుండి స్వగ్రామానికి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ప్రస్తుతం ఆయన వలిగొండలోని రేణుక హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మొగిలిపాక అభివృద్ధి ప్రదాత, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి మంగళవారం ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కిరణ్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం తన వంతు సహాయంగా రూ. 5,000 నగదును బాధితుడికి అందజేశారు. కష్టకాలంలో గ్రామానికి చెందిన వ్యక్తికి తోడుగా నిలవడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జడిగే బుచ్చయ్య యాదవ్, ఉప సర్పంచ్ షేక్ సైదులు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బీమనబోయిన బిక్షపతి, వార్డు సభ్యులు పబ్బు వెంకటేష్, పబ్బు శిరీష బాలకృష్ణ, మచ్చ సునీత స్వామి పాల్గొన్నారు.మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య, మాజీ ఉప సర్పంచ్ విష్ణు చారి, మాజీ పాల సంఘం చైర్మన్ జక్క ఇంద్ర రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మచ్చ నవీన్, జక్క శ్రీనివాస్ రెడ్డి, షేక్ ఫకీర్, మచ్చ ముత్యాలు, బీమనబోయిన మచ్చేందర్, మొగిలిపాక దుర్గయ్య, మొగిలిపాక శామంత్, షేక్ అజిత్ తదితరులు హాజరయ్యారు.

## “"పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్"”



**రాయికల్ ఫిబ్రవరి 24 (నగర నిజం)** సోమవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం వలన రాయికల్ పట్టణము మరియు మండలంలో జరిగిన పంటల నష్టానికి రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని శివాజీ రైతు గోనెరెడ్డి సంఘం రాయికల్ అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాయికల్ లో మండల వ్యాప్తంగా మొక్కజొన్న ,నువ్వు ,మామిడి తోటలకు నష్టం జరిగిందని ఇట్టి రైతులకు ఎకరానికి రూపాయలు 20వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. అదేవిధంగా వానకాలం సీజన్లో వరి పంటలకు జరిగినటువంటి నష్టానికి ప్రభుత్వం ఎకరాన రూపాయలు 10,000 ఇస్తామని ప్రకటించిన కూడా ఇంతవరకు రైతులకు నష్టపరిహారం అందలేదు. కావున ప్రభుత్వము రైతులను వెంటనే ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి జిల్లాల పెద్ద మల్లారెడ్డి, కోశాధికారి కడపటి రాజేందర్ రెడ్డి ,కార్యవర్గ సభ్యులు జిల్లాల రాజ రెడ్డి, కుర్మ రాజేందర్రెడ్డి ,జిల్లాల గంగారెడ్డి ,ధర్మ గంగారెడ్డి లయు పాల్గొన్నారు.

## SSC ప్రీ ఫైనల్ పరీక్షల కేంద్రం ఆకస్మిక తనిఖీ



**రాయికల్ ఫిబ్రవరి 24 (నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో SSC ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న పరీక్ష కేంద్రాన్ని విద్యార్థులను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షా అనంతరం పిల్లలకు రాబోవు రాజ ఫైనల్ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో తగు సూచనలు, సలహాలు ఇచ్చారు పరీక్ష సమయంలో ఎలాంటి ఒత్తిడి కి గురికావద్దని, ఉపాధ్యాయులు చెప్పే సూచనలు పాటించాలని, పరీక్షలు అయ్యే వరకు పాఠశాలలో జరిగే తరగతులకు తప్పకుండ హాజరు కావాలని సూచించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవి కుమార్, మల్లారెడ్డి లు పాల్గొన్నారు.

# దినకర్ అంత్యక్రియల్లో పాల్గొన్న రాజకీయ నాయకులు

- దినకర్ పాడే మోసిన మాజీ కౌన్సిలర్లు దేవరంపల్లి బుచ్చిరెడ్డి, కొనమొల్ల శ్రీనివాస్
- దినకర్ కు కన్నీటి నివాళి అర్పించిన తండ్రి సహచర క్లాస్మేట్ మిత్రులు



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 24 (నగరనిజం ప్రతినిధి):** రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు విడిచిన బీటెక్ విద్యార్థి కొత్త దినకర్ కు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతోపాటు స్థానిక నేతలు ఘనంగా నివాళి అర్పించారు. రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కొత్త దినకర్ తండ్రి కొత్త కృష్ణ సహచర క్లాస్మేట్ మిత్రులు అంత్యక్రియలకు హాజరై కన్నీటి నివాళి అర్పించారు. అంత్యక్రియలకు హాజరైన స్థానిక మాజీ కౌన్సిలర్లు దేవరంపల్లి బుచ్చిరెడ్డి, కొనమొల్ల శ్రీనివాస్ కొత్త దినకర్ పాడే మోశారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని ఆర్.బి నగర్ కాలనీకి చెందిన కొత్త కృష్ణ స్రవంతి దంపతుల కుమారుడు కొత్త దినకర్ (23) బీటెక్ (ఇఇఇ) పూర్తి చేసి ప్రస్తుతం తుక్కుగూడలోని ఓరియంటల్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. అయితే నాలుగు రోజుల క్రితం (ఫిబ్రవరి 20 వ తేదీన) స్నేహితుడిని కలవడానికి గాను పల్సర్ బైక్ పై శంషాబాద్ నుండి గచ్చిబౌలి బయలుదేరిన దినకర్ శంషాబాద్ సమీపంలోని ఆర్ కే గార్డెన్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయాడు. ఈ నేపథ్యంలో సోమవారం నాడు శంషాబాద్ కు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఆర్ బి నగర్ కాలనీ నేతలు, ప్రజలు కొత్త దినకర్ కు ఘనంగా నివాళి అర్పించారు. స్థానిక మాజీ కౌన్సిలర్లు దేవరంపల్లి పుష్పలత బుచ్చిరెడ్డి, కొనమొల్ల శ్రీనివాస్ దినకర్ అంత్యక్రియలకు హాజరై ఘనంగా నివాళి అర్పించారు. అంతేకాకుండా ఆయన పాడే మోసి ఘనంగా నివాళి అర్పించారు.

### దినకర్ కు కన్నీటి నివాళి అర్పించిన కొత్త కృష్ణ చిన్ననాటి క్లాస్మేట్ మిత్రులు

శంషాబాద్ సమీపంలోని ఆర్ కే గార్డెన్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కొత్త దినకర్ భౌతిక కాయానికి దినకర్ తండ్రి కొత్త కృష్ణ సహచర క్లాస్మేట్ మిత్రులు ఘనంగా నివాళి అర్పించారు. సోమవారం సాయంత్రం జరిగిన దినకర్ అంత్యక్రియల్లో పాల్గొన్న దినకర్ తండ్రి కొత్త కృష్ణ క్లాస్మేట్ మిత్రులు మద్ది ధర్మారెడ్డి, తోట లవకుశ రెడ్డి, మధుసూదన్ రెడ్డి (ఉపాధ్యాయుడు), కాసుల చంద్రశేఖర్ గౌడ్ (సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్), మోచి అనిల్ కుమార్, ఎం నాగేశ్వర్ రావు, జెల్లపల్లి శ్రీనివాస్, ఆలే ధన్ రాజ్, చాకలి రమేష్, మంచర్ల శ్రీనివాస్ (సీనియర్ జర్నలిస్ట్), మల్కారం వెంకట్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. అదేవిధంగా ఆర్బి నగర్ కాలనీ అసోసియేషన్ నేతలు దేవరంపల్లి బుచ్చిరెడ్డి, నరేందర్ గౌడ్, పాండురంగారెడ్డి, కొత్త కాపు సంగారెడ్డి, డాక్టర్ ఆర్.యూ. యాదయ్య, షాబాద్ విజయ్, వెంకట్ రెడ్డి, చారి, తౌటి యాదయ్య తదితరులు మృతుడు కొత్త దినకర్ భౌతిక కాయానికి ఘనంగా నివాళి అర్పించారు. కొత్త దినకర్ ఆకస్మిక మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆర్బీ నగర్ కాలనీ అసోసియేషన్ నేతలు... దినకర్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న దినకర్ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మరోవైపు భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చింతల నందకిషోర్ గుప్తా, వర్తక సంఘం నేతలు చింతల రాము గుప్త, కొత్త ధర్మ గుప్తా తదితరులు సైతం కొత్త దినకర్ ఆకస్మిక మరణం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు దినకర్ కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలి : బీఆర్ఎస్



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 24 ( నగరనిజం ) :** యాచారం – నందివనపర్తి రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు సయ్యద్ జానీ, పట్నం నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు మహమ్మద్ కాజు యాచారం ఎంపీడీవో రాధారాణికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొన్ని సంవత్సరాలుగా యాచారం – నందివనపర్తి రోడ్డును ఎవరు పట్టించుకోవడం లేదని వాపోయారు. ప్రయాణికులు, ప్రజలు ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటే నరకయాతన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డుపై వాహనాల రద్దీ పెరగడం వల్ల దుమ్ము, ధూళి పిల్లలకు చేరి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఈ రోడ్డుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. తక్షణమే రోడ్డు సమస్య పరిష్కరించి, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో రాధారాణి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ గ్రామ కార్యదర్శి యాదయ్య, వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

## గజ్జెల నారాయణ వెంకటలక్ష్మి జ్ఞాపకార్థం 15వ వర్ధంతి సందర్భంగా అన్నదానం



**వలిగొండ, ఫిబ్రవరి 24:( నగర నిజం) :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో కీర్తిశేషులు శ్రీ గజ్జెల నారాయణ వెంకటలక్ష్మి గార్ల 15వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వలిగొండ మెయిన్ రోడ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన ఈ అన్నదానం కార్యక్రమం భావోద్వేగభరిత వాతావరణంలో సాగింది.ఈ కార్యక్రమంలో గజ్జెల వీరేశం వసంత, గజ్జెల వెంకటేశ్వర్లు సునీత, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త గజ్జెల అమరేందర్ సంతోషి, హన్సిక, పరిణిత, గజ్జెల సతీష్ ప్రతిభ, సుశాంత్, జయశంకర్ హిరణ్మయి తదితర కుటుంబ సభ్యులు, మనుమలు, మనుమరాళ్లు మరియు బంధుమిత్రులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## పంట నష్టం పరిశీలించిన మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్



**రాయికల్ ఫిబ్రవరి 24 (నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని పలు గ్రామాల్లో నిన్న కురిసిన అకాల వర్షాల కారణంగా రైతుల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వరి, మొక్కజొన్నతో పాటు ఇతర సాగు పంటలు నేలకూలి రైతులు ఆందోళనకు గురయ్యారు.ఈ నేపథ్యంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ రోజు ప్రభావిత గ్రామాలను సందర్శించారు. పంట పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించి, నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పంట నష్ట పరిహారాన్ని రైతులకు వెంటనే అందజేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రత్నకరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదయశ్రీ, బిఆర్ఎస్ నాయకులు రామాపతిరావు, రాజేందర్ గౌడ్, ప్రశాంత్ రావు, సత్యం గౌడ్, సంతోష్ రావు, పంట నష్టపోయిన రైతులు గడ్డం మల్లారెడ్డి, ఏనుగంటి నాగరాజు, వెంకటేష్ రాజేందర్, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలపై ప్రజలు ప్రశ్నించేలా పోరాటం చేయాలి





- మహేశ్వరం ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకోవాలి
- మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం ఫిబ్రవరి 24, (నగరనిజం) :** కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు ప్రశ్నించేలా బిఆర్ఎస్ నాయకులు పోరాటం చేయాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని ఓ ఫామ్ హౌస్ లో మహేశ్వరం మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేలా ప్రజల తరపున బిఆర్ఎస్ నాయకులు పోరాటం చేయాలని ఆమె సూచించారు. ఇచ్చిన హామీలను మోసం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆమె ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం చేయాలని ఆమె బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు చర్చించుకునేలా ప్రయత్నాలు కొనసాగించాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు దొంగ హామీలతో ప్రజలను మోసం చేసిందని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్ సీనియర్ నాయకులు కర్రొల చంద్రయ్య మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం మంచే పాండు యాదవ్, దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్, హనుమగల్ల చెంద్రయ్య, కాడెమోని ప్రభాకర్, బుసగల్ల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి సహకారంతో ఇంద్రేశంను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

- పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



నగర నిజం ఫిబ్రవరి 24 సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటీని సమిష్టి సహకారం, సమన్వయంతో ఆదర్శంగా తీర్చిదిద్దుదామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.మంగళవారం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ తొలి పాలకవర్గ సమావేశానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులుగా పని చేసే అవకాశం కొద్ది మందికే లభిస్తుందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోయే ఐదేళ్లపాటు ప్రతి వార్డుని ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఇంద్రేశం మున్సిపల్ అభివృద్ధికి ఇప్పటికే 15 కోట్ల రూపాయలు మంజూరు కావడం జరిగిందని.. అతి త్వరలో వీటికి సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు.ప్రభుత్వం అందించే నిధులతో పాటు సి ఎస్ ఆర్ నిధులను సైతం అభివృద్ధి పనులకు కేటాయించబోతున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఇంద్రేశం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుశంగుల ప్రమీల, వైస్ చైర్మన్ పట్లొల్ల హరీష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- పరీక్షలను ఎలాంటి చిన్న తప్పిదాలకు తావివోద్దు
- పరీక్షా కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు
- జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షలపై టెలీ కాన్ఫరెన్స్




**రంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 24 ( నగరనిజం ) :** ఈ నెల 25వ తేదీ బుధవారం నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ఎలాంటి చిన్న తప్పిదాలకు తవ్వివకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత ఆర్డీఓలు, ఎంపిడిఓలు, ఆర్.సి.లు, పోలీస్ శాఖ అధికారులు, విద్యుత్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షలపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 25వ తేదీ బుధవారం నుండి మార్చ్ 18వ తేదీ వరకు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనులను సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, డివిజన్ స్థాయిలో సంబంధిత అధికారులతో వాట్సప్ గ్రూప్ చేయాలన్నారు. ఆర్డీఓ కార్యాలయాలలో ఎగ్జామ్ సెల్ ను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా నిర్వహించాలన్నారు. జిల్లాలో 200 పరీక్షా కేంద్రాల ద్వారా 84,301 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 70,171 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు, జిల్లాలో మొత్తం 1,54,472 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 31 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని, పరీక్షా పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేసి సిబ్బంది కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన మంచినీరు, ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎవ్వరూ కూడా మొబైల్ ఫోన్స్ తీసుకెళ్లకూడదని, విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికాలు, ముఖ్యంగా మొబైల్ ఫోన్లు తీసుకెళ్లకుండా పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు జగదీశ్వర్ రెడ్డి, అనంత్ రెడ్డి, సరిత, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితా దేవి, పోలీస్ అధికారులు, పోస్టల్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక సదస్సుకు ఎంపిక



**రాయికల్ ఫిబ్రవరి 24 (నగర నిజం)** ఫిబ్రవరి 28 న జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక సదస్సుకు జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించేందుకు రూపొందించిన పరిశోధన పత్రం "సృజనాత్మక బోధన" ఎంపిక కావడం జరిగింది అని జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 28 న హైదరాబాద్ లోని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థలో అభయ్ రాజ్ తన ప్రదర్శనను వివరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాధికారి రాము, మండల విద్యాధికారులు రాఘవులు, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షులు బోయినపెల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి, మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మి, ఉపాధ్యాయులు బెజ్జంకి హరికృష్ణ, ప్రమీల, గ్రామ సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉప సర్పంచ్ కొడిమ్యాల శేఖర్ తదితరులు అభినందించారు.

### పేదల గుడిసెలు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా?

### భూదాన్ భూముల్లో ప్రభుత్వ చర్యను ఖండించిన ఎంపీ రవిచంద్ర



**ఖమ్మం :(నగర నిజం బ్యూరో)ఫిబ్రవరి, 24:** ఖమ్మం నగర శివారులోని భూదాన్ భూముల్లో పదేళ్లుగా నివాసం ఉంటున్న పేదల గుడిసెలను కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా కూల్చి వేయడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండిచారు. అక్కడ నివాసముంటున్న సుమారు 600 పేద కుటుంబాలపై వందలాది మంది పోలీసులు, పదుల సంఖ్యలో జేసీబీలు, ట్రాక్టర్లతో తెల్లవారు జామున్నే దాడి చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అని ప్రగల్బాలు పలికే కాంగ్రెస్ నేతలు.. పేదల ఇల్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ప్రభుత్వం దుర్మార్గంగా విరుచుకుపడటం ద్వారా కాంగ్రెస్ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని మండిపడ్డారు. గుడిసెల తొలగింపును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, బాధితులకు అండగా ఉంటామని ఎంపీ రవిచంద్ర హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలపై నిజంగా సానుభూతి ఉంటే తక్షణమే అక్కడి అర్హులైన పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేయాలని వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు.

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో

## వేములకొండ పెద్ద చెరువు తూములు

- కట్ట సర్వే పూర్తి




**వలిగొండ, ఫిబ్రవరి 24 (నగర నిజం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామంలో ఉన్న పెద్ద చెరువు తూములు మరియు చెరువు కట్టను మండల ఏఈ జ్యోతిర్మయి, ఏఈ శిల్ప ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సర్వే కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్లు రమేష్, కుమార్ పాల్గొన్నారు. అలాగే వేములకొండకు చెందిన రైతు పులిపలుపుల రాములు తదితరులు హాజరై చెరువు పరిస్థితులను సమీక్షించారు. గ్రామ వ్యవసాయ అవసరాల దృష్ట్యా చెరువు తూములు మరియు కట్ట బలోపేతంపై అధికారులకు రైతులు పలు సూచనలు చేశారు. ఈ సర్వే ద్వారా భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు దిశానిర్దేశం లభించనుంది. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో నిర్వహించబడినట్లు, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్కే రసూల్ తెలిపారు. ఎమ్మెల్యే గారి సహకారంతో గ్రామ అభివృద్ధికి మరింత వేగం చేకూరుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం

## ఈనెల 26న శ్రీ సాయి శతకోటి జప మహా యజ్ఞం ముగింపు ఉత్సవం జయప్రదం చేయండి

- దిల్సుఖ్నగర్ షిరిడి సాయి సంస్థాన్ ట్రస్ట్




**దిల్సుఖ్నగర్ ఫిబ్రవరి 24 (నగర నిజం):** శ్రీ సాయి శతకోటి 100 కోట్ల జప మహా యజ్ఞం ముగింపు ఉత్సవ కార్యక్రమమును దిల్సుక్ నగర్ షిర్డీ సాయి బాబా సంస్థాన ట్రస్ట్ ఆధ్వర్యం లో ఈ నెల 26వ తేదీన ఘనంగా నిర్వహించడం జరుగుతుంది అని ట్రస్ట్ అధ్యక్షుడు బీ.వీ శ్యామ్ కుమార్ తెలిపారు. భక్తులందరిచే శ్రీ సాయి నామ నగర సంకీర్తన కార్యక్రమం తో పాటు,శ్రీ సాయి అఖండ దీప ప్రజ్వలన,చతుర్వేద పారాయణం,వేద పండితులచే లోక సంక్షేమం కోరుతు నాలుగు వేదములు పారాయణం,అఖండ సాయి నామము కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అధ్యక్షుడు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు సాయి నామ శోభయాత్ర సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం నుండి ప్రారంభమై దిల్సుక్ నగర్ సాయిబాబా టెంపుల్ వరకు భజన బృందంలో కోలాటం,శోభాయాత్ర ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాత్రి మహా హారతి కార్యక్రమం తో ఈ ప్రోగ్రాం ముగుస్తుంది అని తెలిపారు. సాయి భక్తులందరూ ఈ కార్యక్రమం లో పాల్గొని శిరిడి సాయినాధుని తీర్థ ప్రసాదలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందగలరని సాయి బాబా సంస్థాన ట్రస్ట్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో దిల్సుఖ్నగర్ సాయిబాబా సంస్థాన్ ట్రస్టు మాజీ అధ్యక్షులు ఊర నరసింహ గుప్తా, గుండ మల్లయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వరం మండలం మన్సన్ పల్లి గ్రామంలో జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ కంది రమేష్ తీగల కృష్ణారెడ్డికి జ్ఞాపికను బహూకరించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పలువురు పాల్గొన్నారు.
మహేశ్వరం ఫిబ్రవరి 24, (నగరనిజం).

## ' రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి'

- పండ్ల మార్కెట్ నిర్మాణానికి మంత్రిమండలి ఆమోదం శుభపరిణామం
- రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం
- గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి
- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పండ్ల రసాలతో అభిషేకం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 24 ( నగరనిజం ) : సీఎం రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు అని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం కోహెడ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయిలో పండ్ల మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలపడం హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి యొక్క చిత్రపటానికి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... కోహెడ ప్రాంతంలో సర్వేనెంబర్ 167 లో రాష్ట్ర ప్రభుత్వ 239 ఎకరాల పండ్ల మార్కెట్ నిర్మాణానికి అధికారికంగా ప్రభుత్వం కేటాయించి ఆమోదం తెలపడం శుభ పరిణామం అన్నారు. మరోసారి రైతుల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం నిలిచిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా రైతులు, వర్తకులు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు. రైతు ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. రైతు బాంధవుడిగా సీఎం రేవంత్ రెడ్డి పేరు తెచ్చుకున్నారని, త్వరలో శంకుస్థాపన చేపడతామని చెప్పారు. సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తదితరులకు పాలకవర్గం తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కరాచారి, పాలకవర్గ సభ్యులు జైపాల్ రెడ్డి, అంజయ్య, లక్ష్మి, బండి మధుసూదన్ రావు, గణేష్ నాయక్, మచందర్ రెడ్డి, నరసింహ, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, అధికారులు, రైతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భాషా సామర్థ్యాల పెంపునకు కృషిచేయాలి




**రాయికల్ ఫిబ్రవరి 24 (నగర నిజం)** విద్యార్థులలో కనీస భాషా సామర్థ్యాల పెంపునకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ దిశగా భాషోపాధ్యాయులు కృషి చేయాలని పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్ అన్నారు . మంగళవారం రాయికల్ మండలం తాట్లవాయి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నందు రాయికల్, మేడిపల్లి, భీమారం మండలాల పాఠశాల సముదాయం తెలుగు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తెలుగును సరిగా చదవలేకపోతున్నారని, రాయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థికి చదవడం రాయడం వచ్చే విధంగా విశేష కృషి చేయాలని సూచించారు. సమావేశం లో తెలుగు రిసోర్స్ పర్సన్స్ చెరుకు మహేశ్వర శర్మ , డాక్టర్ మోతుకుల నారాయణ గౌడ్ లు మాట్లాడుతూ ప్రస్తుత విద్యాసంవత్సరం లో ఇది చివరి సమావేశమని సమావేశ అంశాలను వివరించారు. అభ్యసన సామర్థ్యాలు తక్కువగా ఉన్న విద్యార్థులను గుర్తించి వారిలో భాషా నైపుణ్యాలను పెంపొందించాలని కోరారు. విద్యార్థుల్లో అభ్యాస ఫలితాలు సాధించడానికి తగు వ్యూహాలను అమలు చేయాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ నూతికట్ల సత్యనారాయణ,రాయికల్, మేడిపల్లి, భీమారం మండలాల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు, చెరుకు మహేశ్వర శర్మ,యస్ గంగారాజం, శ్రీలత,సంద రాజేందర్, నరేందర్ సముద్రాల లక్ష్మి , గాజుల శ్రీనివాస్ చెరుకు సంధ్యారాణి, పుష్పలత, రుక్సానా తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాల నిర్మాణానికి నిరంతరం కృషి

- బీఆర్ఎస్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి
- మల్లన్న దేవాలయ నిర్మాణానికి విరాళం



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 24 ( నగరనిజం ) :** ఆలయాల నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ఉప్పరిగూడ మాజీ సర్పంచ్ బూడిద రాంరెడ్డి తెలిపారు. మంగళవారం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో నిర్మిస్తున్న మల్లన్న దేవాలయ నిర్మాణానికి ఆయన బీఆర్ఆర్ ఫౌండేషన్ తరఫున విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బూడిద రాంరెడ్డి మాట్లాడుతూ... ఆలయాల నిర్మాణాలకు తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ సహాయ,సహకారాలు అందజేస్తుందని తెలిపారు. మల్లన్న దేవాలయ నిర్మాణంలో తాము భాగస్వాములు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మల్లన్న ఆశీస్సులతో ప్రజలంతా సుఖ,సంతోషాలతో పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆ మల్లన్న స్వామిని వేడుకున్నారు. అనంతరం మల్లన్న దేవాలయ కమిటీ సభ్యులు బూడిద రాంరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పున్నం రాము, యాదవ సంఘం పెద్దలు బాలరాజు యాదవ్, మల్లయ్య, శివయ్య, యాదయ్య, సత్తయ్య, జంగయ్య, దానయ్య, ఐలయ్య, శ్రీశైలం, మధు, నరసింహ, మహేందర్ యాదవ్, కొత్తపల్లి సాయి, అరుణ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## బట్టేల్ గుట్టపై ఛత్రపతి విగ్రహం పెడతాం: అందెల

- శివాజీ మహరాజ్ ర్యాలీ విజయంపై బీజేపీ నేతల హర్షం
- హిందూ ర్యాలీకి అడ్డంకులు సృష్టించిన పోలీసుల కేసులపై రుణం తీర్చుకుంటాం



**బడంగ్పేట్ ఫిబ్రవరి 24 (నగర నిజం)** హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధుడు శ్రీ ఛత్రపతి వీరశివాజీ 396వ జయంతి విజయోత్సహంపై హర్షం వ్యక్తం చేశారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్. నాదర్ గుల్ డీజే పార్టీ కార్యాలయంలో శివాజీ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు నడికుడి యాదగిరి, అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నిమ్మల రవికాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా శ్రీరాములు అందెల పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ర్యాలీకి అనుమతులు ఉన్నా... పోలీసుల అడ్డంకులు సృష్టించినా... వీర శివాజీ వారసులు జయప్రదం చేశారని ఆనందం వ్యక్తం చేశారు అందెల శ్రీరాములు. కాంగ్రెస్ ప్రభుత్వం హిందూవుల కార్యక్రమాలపై ఆంక్షలు విధించినా... భవిష్యత్ లో... బడంగ్ పేట బట్టేల్ గుట్టపై ఛత్రపతి విగ్రహం పెట్టి తీరుతామని శివాజీ శక్తి ఉత్సవ సమితీ సభ్యులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రవికాంత్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సహా హిందూ బంధువులు, శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పెండింగులో ఉన్న రోడ్డు మరమ్మతులు పూర్తిచేయాలి

- యాచారంలో బీఆర్ఎస్, సీపీఐ(ఎం) నాయకుల నిరసన



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 24 ( నగరనిజం ) :** యాచారం – నందివనపర్తి రోడ్డు మరమ్మత్తులు పూర్తిచేయాలని బీఆర్ఎస్ నాయకులు, సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం యాచారం – నందివనపర్తి రోడ్డుపై నిలబడి వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు జానీ, సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ... గత కొన్ని ఏళ్లుగా నందివనపర్తి రోడ్డును పట్టించుకునే నాథుడే లేడని వాపోయారు. వర్షాలు పడినప్పుడల్ల రోడ్డు అంత నీరు నిలిచి ఇబ్బందిగా మారుతుందని అన్నారు. వర్షం వచ్చినప్పుడల్లా రోడ్డంతా గుంతలుగా ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని అన్నారు. వెంటనే ప్రయాణికులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను కోరారు. ఎన్నో సార్లు అధికారులకు విన్నవించినా ఫలితం శూన్యం అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జోక్యం చేసుకుని రోడ్డు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాచారం గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆలోచనే మీకు పెట్టుబడి

- గీతంలో నిర్వహించిన ముఖాముఖిలో

**వజ్ర ఆటోమేషన్ పూర్వ సీఈవో వెల్లడి**



**నగర నిజం ఫిబ్రవరి 24** సంగారెడ్డి ఒక మంచి ఆవిష్కరణ లేదా ఆలోచననే నేడు పెట్టుబడిగా, లేదా మేధో మూలధనంగా పరిగణిస్తున్నారని వజ్ర ఆటోమేషన్ పూర్వ కార్యనిర్వహణాధికారి (సీఈవో) జె. శ్రీనివాసరావు చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'ఎలక్ట్రానిక్స్ ప్యాకేజింగ్ లో అధునాతన ధోరణులు' అనే అంశంపై ఆయన మంగళవారం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. వర్ధమాన ఇంజనీర్లను ఆలోచింపజేసే, అంతర్దృష్టితో కూడిన ప్రసంగంతో ఆకట్టుకున్నారు. ఆరెంజ్ ఎకానమీ అనే భావనను వివరిస్తూ, దీనిని సృజనాత్మకత, ఆలోచనలు ఆర్థిక విలువను ఉత్పత్తి చేసే ఒక పర్యావరణ వ్యవస్థగా శ్రీనివాసరావు అభివర్ణించారు. వయస్సు, అనుభవంపై ఆవిష్కరణ ఆధారపడి ఉండదని, ఆలోచనలను ఫలితాలుగా మార్చగల సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఆశాజనకమైన ఆలోచనలకు నిధులు సమకూర్చడానికి నేడు పెట్టుబడిదారులు సిద్ధంగా ఉన్నారని, విద్యార్థులు ఆయా సాధనాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, వారి భావనలను మెరుగుపరచడానికి అర్థవంతంగా సంభాషించాలని సూచించారు. దాదాపు సగం కంటే ఎక్కువ స్టార్టప్ లు విద్యా ప్రాంగణాల నుంచే ఉద్భవిస్తున్నాయని శ్రీనివాసరావు వెల్లడించారు. విద్యార్థి క్లబ్ లను ఏర్పాటు చేయడం, సహచరులతో సహకరించడం, జట్టు కృషిని స్వీకరించడం మంచిదన్నారు. ఏ వ్యక్తీ ఒంటరిగా అన్ని రంగాలలో నైపుణ్యం సాధించలేడని ఆయన పునరుద్ఘాటించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక వాతావరణంలో విద్యార్థులు తక్షణమే స్పందించడం నేర్చుకోవాలని, నేటి ప్రపంచంలో ఒక దశాబ్దం కూడా చాలా ఎక్కువన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రాణించడం కోసం ఎన్పీటెల్ (చీఁజుూ) వంటి వేదికలను ఉపయోగించుకోవాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. మానవ మెదడుకు పరిమితి ఉందంటూ, ఇది తరచుగా సృజనాత్మకత ఆలోచనను పరిమితం చేస్తుందని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. పలు వీడియో క్లిప్ లు, మన చుట్టూ నిత్యం జరిగే ఉదాహణలతో కూడిన ఫోటోలను చూపుతూ, విద్యార్థులు స్వతంత్రంగా ఆలోచించాలని, వారు గమనించిన దాని వెనుక ఉన్న ఆలోచనలను వ్యక్తపరచమంటూ ప్రోత్సహించారు. విస్తృతంగా చదవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. సహకార వాతావరణంలో మెదడు మరింత సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. సాంకేతిక మార్పును అందిపుచ్చుకోవడంలో విఫలమైతే, ఎందుకూ కొరగాకుండా పోతామని హెచ్చరించారు. మానవ మనుగడ, పురోగతి ఎలక్ట్రానిక్స్ పై ఎక్కువగా ఆధారపడి ఉందని, భవిష్యత్తు సాంకేతిక ఆవిష్కరణ నుంచి విడదీయరాదని శ్రీనివాసరావు స్పష్టీకరించారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి, ప్రొఫెసర్ సీహెచ్. సుమంత్ కుమార్, డాక్టర్ ఎన్. శ్యామ్ సుందర్ సాగర్ కన్వీనర్లుగా వ్యవహరించారు. ఈ ముఖాముఖిలో ఈఈసీఈ విద్యార్థులు పాల్గొని, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ధోరణులపై ప్రశ్నలడిగి, వివరాలు తెలుసుకున్నారు.

# రేపటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలు

- పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు
- జిల్లాలో 28 పరీక్ష కేంద్రాలు
- కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ బ్యూరో: నగర నిజం :** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల నిర్వహణ కి..పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి అయ్యాయని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులకు సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ నగేష్, ఎస్పీ డీ.వి శ్రీనివాసరావు , డీఈఓ విజయ, ఇంటర్మీడియట్ అధికారి మాధవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిపిఓ యాదయ్య, మున్సిపల్ కమిషనర్స్ లతో కలిసి మంగళవారం కలెక్టర్ కార్యాలయం నుండి ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....ఈ నెల 25వ తేది నుంచి వచ్చే నెల (మార్చి) 16వ తేదీ వరకు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహిస్తారని వివరించారు. ఈ సం: ఇంటర్ మొదటి సంవత్సరం లో 6309, రెండవ సం; 6025 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. జిల్లాలోని మొత్తం 28 సెంటర్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.కేంద్రాలలో క్లాక్ రూమ్ సౌకర్యం ఉండాలని... ఎట్టి పరిస్థితి లో మొబైల్ ఫోన్ లను లోపలికి తీసుకుపోకుండా పక్కాగా నిఘా పెట్టాలన్నారు. విద్యార్దులు నిర్దేశించిన సమయం లోపు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్షలు రాసే విద్యార్దుల కోసం ఈ సారి రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా హాల్ టిక్కెట్ పైన Q R కోడ్ ఏర్పాటు చేశారని...తద్వారా ఆ కోడ్ ను స్కాన్ చేస్తే సంబంధిత పరీక్ష కేంద్రాల వివరాలను (లోకేషన్) తెలుపుతుందన్నారు. అలాగే పరీక్షల సమయంలో విద్యార్దులు మానసికంగా ఒత్తిడికి గురైతే , ఒత్తిడిని తట్టుకొని ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేవిధంగా టేలి మానస్ నెం: 14416 కి ఫోన్ చేస్తే నిపునులు కౌన్సిలింగ్ ల ఇస్తారన్నారు అలాగే విద్యార్దులు సమస్యలను నివృత్తి చేసుకోనుటకు కంట్రోల్ రూమ్ నెం: 7671033323, 9603615652 కి ఫోన్ చేయవచ్చన్నారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు సజావుగా కొన సాగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అలాగే ముందస్తుగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరీక్ష కేంద్రాల్లోని కల్పించిన వసతులను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యార్థులు పరీక్ష కేంద్రంలోనే ఉండాలన్నారు ప్రశ్నపత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.పరీక్షలు సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా, నిరంతరం విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు, అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి, తగినన్ని మందులు నిల్వ పెట్టాలని వైద్య అధికారులకు సూచించారు, అవసరమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను, పరీక్షా కేంద్రాల వద్ద 163 దీఛీూ సెక్షన్ ఏర్పాటు చేయాలని, అలాగే పరీక్షలు కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులను మూసి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, వేసవి దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన త్రాగునీరు సమకూర్చి, కేంద్రాల పరసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు, అలాగే జవాబు పత్రాలను పగడ్బందీగా తీసుకువెళ్లేందుకు పోస్టల్ శాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో వ్యవహరించి, పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు వివిధ ప్రాంతాలనుండి వచ్చే విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేక ఆర్టిసి బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆయన ఆదేశించారు. గతం లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించామని...ఈసారి కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని, పరీక్షలను విజయవంతం చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద నిబందనల మేరకు 163 దీఛీూ సెక్షన్ ఏర్పాటు తో పాటు ప్రశ్న పత్రాలు పరీక్ష కేంద్రాలకు తీసుకొని వెళ్లె సమయంలో బందొబస్తు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత విద్యాశాఖ, మెడికల్, ఆర్టీసీ, ట్రెజరీ సంబంధిత శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు



- వేములకొండలో మంజూరు

**పత్రం అందుకున్న లబ్ధిదారు దంతూరి రాజమణి**

**వలిగొండ, ఫిబ్రవరి 24:( నగర నిజం)** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని లబ్ధిదారు దంతూరి రాజమణికి అధికారికంగా అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఈ మంజూరు పత్రం పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం, ఉపసర్పంచ్ అంబటి సాయికుమార్, పాలకవర్గ సభ్యులు ఏర్పుల పద్మ యాదయ్య, బత్తుల సువర్ణ, మాజీ సర్పంచ్ బోడ బాలయ్య, కో-ఆప్షన్ సభ్యుడు మాజీ ఎస్.కే. రసూల్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కాడిగల రవి పాల్గొన్నారు. అదేవిధంగా వేములకొండ గ్రామ సీనియర్ నాయకులు పులి పంపుల రాములు, గౌడ్ గాజుల యాదగిరి, గౌడ్ గాజుల మల్లేశం గౌడ్, మామిడి దుర్గయ్య, కడిగేళ్ల కాటమయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం ను దంతూరి రాజమణి అందుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల గృహావసరాలను తీర్చేందుకు కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని ఉపసర్పంచ్ అంబటి సాయికుమార్ మరియు సర్పంచ్ ఏర్పుల వెంకటేశం పేర్కొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంతోనే భూమి సారవంతం

- రైతులకు డా. ప్రతాప్‌రెడ్డి సూచనలు.
- రసాయన ఎరువుల వినియోగం తగ్గించి జీవన ఎరువులు వాడాలని పిలుపు



**మెదక్ బ్యూరో: నగర నిజం,:** స్థానికంగా నిర్వహించిన సేంద్రియ వ్యవసాయ అవగాహన సదస్సులో ఖఎఖ శాస్త్రవేత్త డా. ప్రతాప్‌రెడ్డి రైతులకు కీలక సూచనలు చేశారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూమి సారవంతత తగ్గిపోతుందని, అందుకే జీవన ఎరువుల వినియోగాన్ని పెంచాలని సూచించారు. ముఖ్యంగా PSB, అజాటోబాక్టర్ (Azotobacter), రైజోబియం (Rhizobium) వంటి జీవ ఎరువులు వాడటం ద్వారా భూమి ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ప్రస్తుతం ప్రతి గ్రామంలో వరి పంట సాగు ఎక్కువగా జరుగుతోందని, అయితే చీడపీడలను ముందుగానే గుర్తించి తగిన యాజమాన్య పద్ధతులు పాటిస్తే నష్టాలు తగ్గించుకోవచ్చని చెప్పారు. సమగ్ర చీడపీడల నిర్వహణ (IPM) విధానాలు పాటించడం ద్వారా ఖర్చులు తగ్గి, లాభాలు పెరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (హీూూ) స్రవంతి, వ్యవసాయ విస్తరణ అధికారులు (AEO\T) నరేందర్, సచిన్ మరియు పలువురు రైతులు పాల్గొన్నారు. రైతులు సేంద్రియ వ్యవసాయం పట్ల ఆసక్తి వ్యక్తం చేసి, జీవ ఎరువుల వినియోగంపై మరిన్ని శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE